విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

నేడే జిఎస్ఎల్వి ఎఫ్15 రాకెట్ ప్రయోగం

వార్త మెయిన్‌లో

అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి

బుధవారం 29 జనవరి, 2025 8 పేజీలు

మండల స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల్లో సమస్యలను గుర్తించాలి

క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించాలి :కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నదని, క్షేత్ర స్థాయిలో పలు పథకాల అమలు తీరు, లబ్ధిదారులకు చేరుతున్నది లేనిది పరిశీలించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం లో జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాదరితో కలసి ప్రభుత్వ పథకాల అమలు తీరు, పర్యవేక్షణకు తీసుకోవలసిన చర్యల పై మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు దృష్ట్యా పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని, వీటి అమలు తీరు మరియు శాఖల పని తీరును పర్యవేక్షించడం ద్వారా లోపాలను సరిదిద్ది సమర్థవంతంగా ప్రజలకు సుపరిపాలన అందించేందుకు తీసుకోవలసిన చర్యల పై దృష్టి పెట్టాల్సిన అవసరం కలదన్నారు. ఇందుకు మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండల పరిధిలో అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్ లు, హాస్టల్ లు, పిహెచ్‌సిలు, సచివాలయాలు, సంబంధిత కార్యాలయాలన్నింటినీ పరిశీలించడం ద్వారా సిబ్బంది పని తీరును అంచనా వేయవచ్చునని, లోపాలను గుర్తించి సరిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఉదాహరణకు పాఠశాలలలో మధ్యాహ్న భోజనం తనిఖీ, బడి బయట పిల్లల వివరాల సేకరణ, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం సరఫరా సంబంధిత అంశాల పరిశీలన పి హెచ్ సి స్థాయిలో

2లో

నిర్దేశిత గడువులోగా స్మార్ట్ సిటీ పనులను పూర్తి చేయాలి

స్మార్ట్ సిటీ పై ఎన్ఇసి కంపెనీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ .ఎస్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ .ఎస్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం తిరుపతి కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరం నందు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ నారపురెడ్డి మౌర్య, స్మార్ట్ సిటీ పై ఎన్ఇసి కంపెనీ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుతున్న అభివృద్ధి పనులు నిర్దేశిత సమయంలోపు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. పూర్తి అయిన పనులకు నిధులు విడుదల చేసి వెంటనే పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. పెండింగ్ లో వివిధ దశలలో ఉన్న ప్రాజక్టుల పనులలో పురోగతి ఉండాలని తెలిపారు. నగరంలో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ భవనం నిర్మాణ పనుల కూడా నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జిఎం. చంద్రమౌళి,ఎన్ఇసి ప్రతినిధులు ప్రదీప్, జమాల్, అంబర్, ఫణి కుమార్, కెల్ట్రాన్ సతీష్, ఏఇకామ్ ప్రతినిధిలు బాలాజీ, చంద్రా రెడ్డి, హేమ, ఎస్ఈ శ్యాంసుందర్, ఈ ఈ చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హరిత విప్లవం ఆరోగ్య భారతాన్ని దెబ్బ తీసింది

: పద్మశ్రీ అవార్డీ సుభాష్ పాలేకర్

- ప్రకృతి వ్యవసాయా విధానానికి "సుభాష్ పాలేకర్ క్రిషి"గా రైతులందరూ ముక్తకంఠంగా ఏడుకొండల వాడి సాక్షిగా నామకరణ"

విశాలాంధ్ర - తిరుపతి : హరిత విప్లవం ఆరోగ్యకరమైన భారతాన్ని దెబ్బ తీసిందని పద్మశ్రీ అవార్డీ సుభాష్ పాలేకర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ శ్రీనివాస ఆడిటోరియంలో మంగళవారం జరిగిన "సుభాష్ పాలేకర్ క్రిషి" వ్యవసాయ విధానంపై ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.పాకనాటి

2

టాక్సీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

ఘనంగా టాక్సీ వర్కర్స్ యూనియన్ మహాసభ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలో ఏఐటీయుసి ఆధ్వర్యంలో ట్యాక్సీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ తిరుపతి గంధమనేని శివయ్య భవన్లో జరిగింది ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి కే రాధాకృష్ణ లు మాట్లాడుతూ పెద్ద పెద్ద చదువులు చదువుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక సొంత కాళ్లపై నిలబడదామని ఫైనాన్స్ వారి సహకారంతో వాహనాలను కొనుగోలు చేసి ఓనర్ కమ్ డ్రైవర్

2

డిజిటల్ అరెస్టు ముసుగులో అమాయకుల్ని మోసం చేస్తూ

కోట్లు దోచుకుంటున్న ముఠా

విశాలాంధ్ర - తిరుపతి : ఆరుగురు ముద్దాయిల అరెస్ట్, వారి వద్ద నుండి 32.5 లక్షల నగదు, 141 గ్రాముల బంగారం (విలువ సుమారు 10 లక్షలు) 8 సెల్ ఫోన్ లు, 2 ల్యాప్ టాప్, మరియు ఒక ముద్దాయి అకౌంట్లోని బాధితురాలి 10 లక్షల నగదు ఫ్రీజ్.ముంబై క్రైమ్ పోలీసులని, సి.బి.ఐ అధికారులమని చెప్పే వారి మాటలను నమ్మకండి.హై ప్రొఫైల్ వ్యక్తులే కాదు, సాధారణ వ్యక్తులను కూడా ఎంచుకుని డబ్బులు కొట్టేస్తున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐ.పి.యస్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం నందు కేసు వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తిరుపతి నగరానికి చెందిన సీనియర్ సిటిజన్ సుమారు 65 సం., వయసు కలిగిన మహిళకు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ మరియు

2లో

ఉత్తరక్రియలు

మా పిన్నతండ్రి గారైన

శ్రీ దువ్వూరు కృష్ణారెడ్డి గారు

తేది : 13-01-2025 సోమవారం స్వర్గస్తులైనారు.

వారి పవిత్ర ఆత్మశాంతి కొరకై

తేది : 29-01-2025 బుధవారం శిలాప్రతిష్ఠ

తేది : 30-01-2025 గురువారం బ్రాహ్మణ బియ్యాలు

తిరుపతి జిల్లా, చిల్లకూరు మండలం,

బల్లవోలు గ్రామంలోని మా స్వగృహము నందు

వారి పెద్దకర్మ జరుగును. కావున తెలియచేయడమైనది.

కీ।। శే।। దువ్వూరు కృష్ణారెడ్డి

ఇట్లు : అన్న కుమారుడు

దువ్వూరు వినయ్‌కుమార్ రెడ్డి

మీ శ్రేయోభిలాషులు చెరుకూరి పద్మజ, దామవరపు సుధాకర్, కొట్లు వెంకటసుబ్బయ్య

మండల స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల్లో సమస్యలను గుర్తించాలి

(మొదటి పేజీ తరువాయి) మెడికల్ ఆఫీసర్ల సమయ పాలన పరిశీలన, మందుల నిల్వ సామర్థ్యం, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు, గర్భిణీలు బాలింతల నమోదు, పౌష్టికాహారం వారికి అందుతున్నదీ లేనిది పరిశీలించడం, వారి పని తీరులో లోపాలు ఉన్నట్లయితే గుర్తించి సంబంధిత జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి నిర్ణీత గడువు లోపు వారి లోపాలను సరిదిద్దుకుని పని చేసేలా సూచనలు చేయడం, తద్వారా పరిపాలన సులువుగా సమర్థవంతంగా చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆర్డిఓ లు కేవలం రెవెన్యూ అంశాల పైనే కాకుండా వారి పరిధిలో గల అన్ని కార్యాలయాల పని తీరును పరిశీలించాలన్నారు. ఈ సమావేశం లో డి ఆర్ ఓ మోహన్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, పిఆర్ ఎస్ఈ చంద్ర శేఖర్ రెడ్డి, డిఈఓ వరలక్ష్మి, ఐ సి డి ఎస్ పి డి వెంకటేశ్వరి, జిల్లా హార్టి కల్చర్ అధికారి మధుసూదన్ రెడ్డి, డి ఎల్ డి ఓ రవి కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీనివాసులు, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, ఇతర సంబంధిత అధికారులు కలెక్టరేట్ నుండి పాల్గొనగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలమనేరు, కుప్పం, నగరి ఆర్ డి ఓ లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

టాక్సీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)టాక్సీలు నడుపుకొని జీవనం సాగిస్తున్నారు వీరికి అనేక సమస్యలు ఉన్నాయి ప్రభుత్వం నుండి సహకారం లేదు పోలీసుల నుండి వేధింపులు సిగ్నల్ పాయింట్ల వద్ద చలానాలు పెనాల్టీలు ఎక్కువ తోలిన డబ్బులు వీటికి చెల్లించి ఉట్టి చేతులతో ఇంటికి వెళ్ళవలసిన పరిస్థితులు ప్రస్తుతం ఉంటున్నాయి అందుకే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలకు సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు టాక్సీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని 50 సంవత్సరముల వయసు దాటిన వారికి పదివేల రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలని ఆర్టీవో ద్వారా లైసెన్స్ పొందిన ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు మంజూరు చేయాలని బ్యాంకు నుండి వడ్డీ లేని రుణాలు మంజూరు చేయించడానికి ప్రభుత్వం సహకరించాలని టోల్ గేట్లు వద్ద పార్కింగ్ ఫీజుల వద్ద టాక్సీ కార్మికులకు గేట్ మినహాయింపులు ఇవ్వాలని ఈ సదుపాయాలు ఉండే విధంగా దేశవ్యాప్తంగా టాక్సీ కార్మికులకు సంక్షేమ చట్టం సాధనకై ఏఐటియుసి ఆధ్వర్యంలో రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలి అని వారు అన్నారు 2024 జూలైలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన క్రిమినల్ చట్టాలు రద్దు చేయాలని నాలుగు లేబర్ కోడ్ లు రద్దుకు పోరాటాలు బలపరచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే పోరాటాలలో పాల్గొనాలి అని వారు అన్నారు.ఇంకా ఈ మహాసభలు ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి అధ్యక్షులు కేవైరాజా సిపిఐ నగర ప్రధాన నగర కార్యదర్శి జెల్లా విశ్వనాథం ఏఐటియుసి ఆఫీస్ బేరర్స్ వైయస్ మనీ ఎన్ శివ. లు ప్రసంగించారు ఈ మహాసభకు టాక్సీ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు ఎల్కే నాయుడు జిల్లా అధ్యక్షులు సురేష్ లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు జిల్లా కార్యదర్శి ఏపీ బాల.. నగర కార్యదర్శి రైల్వే బాల.లు . జిల్లాలో జరిగిన కార్యక్రమాలపై వివరణ ఇవ్వడం జరిగింది టాక్సీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇబ్బందులు పై చర్చించి కొన్ని తీర్మానాలు చేయడం జరిగింది.ఇంకా ఈ మహాసభలో ఏఐటీయూసీ నాయకులు వెంకటేష్ సురేష్ అల్లాబకస్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బండి చలపతి జిల్లా కార్యదర్శి ప్రవీణ్ సౌహార్ద సందేశాలు అందివ్వడం జరిగింది.టాక్సీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఈశ్వరరావు ఆర్వి రమేష్ మల్లికార్జున్రెడ్డి దినేష్ భాష రమణ ఎల్ మనీ చంద్ర చౌదరి సురేష్ భాస్కర్ శంకర్ నాగార్జున నాయక్ నీలకంతం తిరుపాల్ నాయక్ రమేష్ పరమేశ్వర్ రెడ్డి అంజి నాయక్ పవన్ పాపారావు రవీంద్రనాయక్ జ్యోతి నాయుడు శ్రీనివాసులు మోహన్ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి జగనన్న మాజీ ఎన్డిసిసిబి చైర్మన్

విశాలాంధ్ర–తిరుపతి: పెళ్లకూరు మండలంలోని చిల్లకూరు పార్టీ ఆఫీసు నందు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏడు నెలలు పూర్తి చేసుకున్నది ఇప్పటివరకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేశారు సంవత్సరంలోపైన అమలు చేస్తారని నమ్మకం మీకు ఉన్నదా అని కామిరెడ్డి ముక్కు సూటిగా ప్రశ్నించడం జరిగింది. ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావడం చంద్రబాబు నాయుడుకు కొత్త ఏం కాదని 40 సంవత్సరాల నుండి ప్రజలను మోసం చేయడమే తప్ప పేద ప్రజలకు న్యాయం చేసే విధానం చంద్రబాబునాయుడు కి తెలియదని కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తెలియజేశారు. సూళ్లూరుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవని అతని అడుగుజాడల్లోనే మేము నడుస్తామని కాబోయే ఎమ్మెల్యే కూడా సంజీవయ్య అని కామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ రెడ్డి, ఒబ్బు.వెంకటరత్నం, రఘు నాయుడు, అట్ల కృష్ణయ్య, వెళ్ళు మోహన్, గంజి దయా కృష్ణ, పసల రమణయ్య, కుమార్ స్వామి, జితేంద్ర, బాలాజీ, బాలసుబ్రమణ్యం, నాయకులు పాల్గొనడం జరిగింది.

హరిత విప్లవం ఆరోగ్య భారతాన్ని దెబ్బ తీసింది

(మొదటి పేజీ తరువాయి) ముఖ్యవక్తగా పద్మశ్రీ సుభాష్ పాలేకర్, ముఖ్య అతిథులుగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె మురళీమోహన్, శాప్ చైర్మన్ రవి నాయుడు, ఎస్వీయూ విసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుభాష్ పాలేకర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ హరిత విప్లవం ద్వారా దిగుబడి పెరిగిన భారతదేశ ఆరోగ్యాన్ని చాలా దెబ్బతీసిందని ఆయన అన్నారు. అందులో వాడే రసాయన, క్రిమిసంహార మందులు వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా మానవాళిని చేరి వారి శరీరాన్ని దహించి వేస్తుందని వాపోయారు. ఈ వ్యవసాయ విధానాలకు ఉపయోగించే పనిముట్ల నుంచి పెద్దపెద్ద ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ యంత్రాల లావాదేవీల వల్ల ఒక గ్రామం నుంచి సరాసరిగా రెండు కోట్లు, భారతదేశం నుంచి 14 లక్షలు కోట్లు విదేశాలకు వెళుతుందని ఆందోళన చెందారు. అంతేకాకుండా జన్యుపరమైన వంగడాల వలన వాతావరణంలో నైట్రోజన్ పెరిగి, ఆ నైట్రోజన్ వాతావరణంలోని ఆక్సిజన్ తో సమ్మిళితమై గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ ఏర్పడి, ప్రపంచ వాతావరణం పెను మార్పులకులోనై, అది వరదలకు, కరువు కాటకాలకు కారణమవుతుందన్నారు. ఈ కలుషిత వాయువులు ఓజోన్ పొరను దెబ్బతీసి, ఏర్పడిన ఓజోన్ రంధ్రాల ద్వారా అల్ట్రా వైలెట్ కిరణాలు వ్యవసాయ ఉత్పత్తిలలో సత్తువని కూడా నాశనం చేస్తున్నాయని అన్నారు. దీనికి పరిష్కారం మూడు లేయర్లు, అయిదు లేయర్ల పంట విధానం, గో ఆధారిత పాంచగవ్య సహజ ఎరువుల వల్ల కృత్రిమ రసాయన, క్రిమి సంహారక ఎరువుల వాడకాన్ని తగ్గించి, వాతావరణం కలుషితాన్ని కట్టడి చేస్తూ, విదేశీ వ్యవసాయ పనిముట్ల వాడకాన్ని తగ్గిస్తూ, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ, విదేశీ మారక ద్రవ్య విలువలు పెంచేందుకు దోహదపడుతుందన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే డా. కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ ఇలాంటి వ్యవసాయ విధానం దేశ భవిష్యత్తుకు అవసరమన్నారు. ఇందులో లభించే ఆహార ఉత్పత్తులు వలన మానవాళి మనుగడకు ఉపయోగం అన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ఈ సుభాష్ పాలేకర్ క్రిషి వ్యవసాయ విధానం యువత అవలంబించాలనీ, దేశ నిత్యవసర వస్తువుల అవసరాల రీత్యా ఈ విధానంలో యువత ఉపాధి పొందవచ్చు అన్నారు. వర్సిటీ ఇంచార్జీ విసి అప్పారావు మాట్లాడుతూ కిమిసంహారక మందులతో పండించే వ్యవసాయం ఉత్పత్తులు క్యాన్సర్, షుగర్, బిపి వంటి మొండి జబ్బులకు ప్రధాన కారణం అవుతుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవితానికి ఇలాంటి సుభాష్ పాలేకర్ క్రిషి వ్యవసాయ విధానం చాలా ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి పాలేకర్ క్రిషి, సేవ్ సంస్థ ప్రతినిధి విజయరామ్ జి, వర్సిటీ ప్రిన్సిపాల్స్ ఆచార్య సుధారాణి ఆచార్య శ్రీనివాస్, ఆచార్య నరసయ్య, వోర్డ్ ప్రతినిధి డా.గంగాధరం, మాజీ ఎఫ్సిఐ సభ్యుడు సిరిగిరి కృష్ణ హరీష్, డా.పత్తిపాటి వివేక్, డా. చంద్ర, డా.వేణు తదితరులు పాల్గొన్నారు.

కోట్లు దోచుకుంటున్న ముఠా

(మొదటి పేజీ తరువాయి) వీడియో కాల్స్ చేసి, ఢిల్లీ సిబిఐ అధికారులమని 200 కోట్లు మనీ ల్యాండరింగ్ కేసు లో బాధితరాలు పేరు మీద ఉన్నబ్యాంక్ అకౌంట్ ను చట్ట వ్యతిరే కార్యకలాపాలకు వినియోగిస్తూ లావాదేవీలు జరుపుతున్నారని అందువలన అరెస్ట్ చేస్తామని భయభ్రాంతులకు గురి చేసి, వివిధ అకౌంట్లు కు ఆమె నగదు ట్రాన్స్ఫర్ చేస్తే వాటిని పరిశీలించి సదరు డబ్బులు మనీలాండరింగ్ కేసులో ఇన్వాల్వ్ కాకపోతే రిలీజ్ చేస్తామని మాయ మాటలు చెప్పి నమ్మించి ఆమె వద్ద నుంచి 2.5 కోట్లు నగదును వివిధ అకౌంట్లో జమ చేసుకోవడం జరిగింది. తరువాత వారు స్పందించకపోవడంతో సైబర్ నేరం జరిగినట్లు గ్రహించి సదరు మహిళ 13-01-2025 తేదీన తిరుపతి జిల్లా వెస్ట్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగా సదరు పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.కేసు దర్యాప్తులో భాగంగా ఇంతకుముందు వెస్ట్ పోలీస్ స్టేషన్ సిఐ వారు రాజమండ్రి కి చెందిన పాలకొల్లు అరుణ్ వినయ్ కుమార్ అనే ముద్దాయిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 24.5 లక్షల నగదు, ఒక 700 కారు, రెండు సెల్ ఫోన్లు, రెండు ల్యాప్ టాప్స్ లు, 16 గ్రాములు బంగారు, నేరం చేయడానికి సాంకేతికంగా ఉపయోగించిన పరికరాలును స్వాధీనం చేసుకోవడం జరిగింది. అంతే కాకుండా అతని అకౌంట్లులో ఉన్న బాధిత మహిళ యొక్క 26 లక్షల నగదు లావాదేవీలను ఫ్రీజ్ చేయడమైనది. కేసు తదుపరి దర్యాప్తులో భాగంగా, కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు, వారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, క్రైమ్, వెస్ట్ పోలీసు వారితో టీం ను ఏర్పాటు చేసి ఈ కేసుకు సంబంధించిన ఆరుగురు ముదాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 32.5 లక్షల నగదు, 141 గ్రాముల బంగారం, 8 సెల్ ఫోన్ లు, 2 ల్యాప్ టాప్, మరియు ఒక ముద్దాయి అకౌంట్లోని బాధితురాలి 10 లక్షల నగదు ఫ్రీజ్ చేయడమైనది. ముద్దాయిలు ఎలాగైనా డబ్బులు సంపాదించాలి అనే దురుద్దేశంతో తో ల సహాయం తో కంబోడియా దేశం వెళ్ళి అక్కడ జీతానికి కస్టమర్ సపోర్ట్ గా పని చేస్తూ, టెక్నాలజీ ఉపయోగించి సైబర్ క్రైమ్ ఎలా చేయాలో ట్రైనింగ్ పొంది, సైబర్ నేరాలకు పాల్పడి విశాఖపట్నం వచ్చి ఒక రూమ్ తీసుకొని అందులో నేరానికి ఉపయోగపడే సామాగ్రి ఉంచి ఇక్కడి నుండే సైబర్ నేరాల కు సంబంధించి ప్రజలకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేసేది ఏమంటే ఎప్పుడు కూడా ముంబై సైబర్ క్రైమ్ అని మరియు సి.బి.ఐ అని, మీరు మనీ లాండరింగ్ కేసులని, ఫేక్ కాల్స్, ఫేక్ వీడియోస్ కానీ మీ పేరు మీద ఒక డ్రగ్స్ పార్సల్ వచ్చిందని, ఫేక్ పాస్పోర్ట్ లో ఉన్నాయని, ఇలాంటివి ఎవరు కూడా నమ్మవద్దు ఎటువంటి పరిస్థితుల్లో కూడా డిజిటల్ అరెస్టులు పాల్పడాలని ప్రయత్నిస్తుండగా వారిపై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. వీరు అమాయకులకు డబ్బులు ఆశ చూపి బ్యాంక్ అకౌంటు లు ఓపెన్ చేయించి వాటి ద్వారా నేరానికి పాల్పడినట్లు తెలిసింది.ఇప్పటి దాకా ఈ కేసులో 7 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 57 లక్షల నగదు మరియు 38 లక్షల విలువ చేసే బంగారం ఇతర వస్తువులను స్వాధీనం చేసుకోవడమైనది మరియు ముద్దాయి అకౌంట్లు లో ఉన్న బాధిత మహిళ యొక్క 36 లక్షల నగదు లావాదేవీలను ఫ్రీజ్ చేయడమైనది.ముద్దాయిల వివరాలు :1. సింగంపల్లి గణేష్, వయస్సు: 34 సం., త్రినాదపురం, విశాఖపట్నం.2. పాలకొల్లు రవికుమార్, వయస్సు: 28 సం., చిన్న వాల్తేరు, విశాఖపట్నం .3. యుల్లి జగదీష్, వయస్సు: 37 సం., సత్య నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, కంచర పాళెం, విశాఖపట్నం.4. పెంకి.ఆనంద్ సంతోష్ కుమార్ ఏసంతోష్, వయస్సు: 39 సం., రామ్ నగర్, హరిపురం, మల్కాపురంపోస్ట్ మండలం, విశాఖపట్నం 5. ఊటా అమర్ ఆనంద్, వయస్సు:33 సం., సుజాతా నగర్, గొల్లవెల్లివాని పాళెం, కాలనీ, పెందుర్తి మండలం, విశాఖపట్నం రూరల్.6. కర్రి.వాసుదేవ్, వయస్సు:34 సం., మురళి నగర్, విశాఖపట్నం.ప్రజలకు ముఖ్య సూచనలు:గత కొద్ది రోజులుగా దేశవ్యాప్తంగా అనూహ్యంగా డిజిటల్ అరెస్టుల కేసుల సంఖ్య పెరుగుతూ ఉంది.్న హై ప్రొఫైల్ వ్యక్తులే కాదు, సాధారణ వ్యక్తులను కూడా ఎంచుకుని డబ్బులు కొట్టేస్తున్నారు సైబర్ కేటుగాళ్లు. ఏ దర్యప్తు సంస్థ లు కూడా వీడియో కాల్స్ ద్వారా అరెస్టులు చేయవు.లు లేదా బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దు. తెలియని లావాదేవీలు చేయకుండా జాగ్రత్తగా ఉండాలి. మీ బ్యాంకు, వ్యక్తిగత వివరాలను తెలియని వారు ఎవరితోనూ పంచుకోకూడదు.్న తెలియని నెంబర్ నుండి వాట్సాప్ వీడియో కాల్ వస్తే స్పందించకూడదని అవసరమైన సమయంలో సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా 112 లేదా తిరుపతి పోలీసు వారి నెంబర్ 80999 99977 లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్, కోరారు.్న తిరుపతి జిల్లా పోలీస్ వారు సైబర్ క్రైమ్ నిపుణుల ద్వారా జిల్లా వ్యాప్తంగా జూమ్ కాన్ఫరెన్స్ లో అవేర్నెస్ ప్రోగ్రామ్స్ కండక్ట్ చేసారు. సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా జూమ్ కాన్ఫరెన్స్ లో సైబర్ క్రైమ్

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

VASTU HOUSING FINANCE

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్సి272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్ఎఫ్సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీని చెల్లించడంలో మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. అందుచేత సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ సం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
ఎస్ రీటా (రుణగ్రహీత), డి.సత్య (సహ-రుణగ్రహీత) LP0000000211520	12-డిసెంబరు-24 తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జిలతో 09-డిసెంబరు-24 నాటికి రూ.679067/-	డి నెం. 8-5, ఎస్.నెం.384, మొగరాలపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, గుడిపాల మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, 517132, మొత్తం విస్తీర్ణం 498.75 చదరపు అడుగులు లేదా 55.41 చదరపు గజాలు. హద్దులు: ఉత్తరం: జయరాజ్ స్థలం, దక్షిణం: విన్సర్ స్థలం, తూర్పు: ఇ సెయ్యన్ ఇల్లు, పశ్చిమం: రోడ్డు

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 29.01.2025
ప్రదేశము: చిత్తూరు

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన లిమిటెడ్

బాలయ్యను మరిన్ని అవార్డులు వరించాలి

ః ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర - తిరుపతి : సినీ హీరో, ఎమ్మెల్యే బాలకృష్ణకు మరిన్ని అవార్డులు వరించాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన సందర్భంగా తిరుపతి బాలకృష్ణ ప్యాన్స్ అసోషియేషన్ అభినందన సభ స్థానిక ప్రైవేట్ హొటల్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించింది. బాలకృష్ణ ప్యాన్స్ సందడి మధ్య భారీ కేక్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కట్ చేశారు. ఎన్టీఆర్ నట,రాజకీయ వారసుడుగా బాలకృష్ణ అనితరసాధ్యమైన ప్రతిభ చూపడంతోనే పద్మభూషన్ అవార్డ్ దక్కిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. దేశంలోనే మూడో అత్యున్నత పురష్కారమైన పద్మభూషణ్ అవార్డ్ బాలకృష్ణకు దక్కడం ఆయన ప్యాన్స్ కే కాకుండా తెలుగు సీని అభిమానులందరికీ ఎంతో సంతోషం కలిగించిందని ఆయన తెలిపారు. యాభై ఏళ్ళ సినీ ప్రస్థానంతోపాటు ఎమ్మెల్యేగా, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ నిర్వహాతో ప్రజా సేవ చేస్తున్న బాలకృష్ణకు మరిన్ని అవార్డులు, పదవులు దక్కాలని శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, శ్యాప్ ఛైర్మన్ రవినాయుడు, టిడిపి నాయకులు దంపూరు భాస్కర్, శ్రీధర్ వర్మ, మహేష్ యాదవ్, హేమంత్ కుమార్, ప్యాన్స్ అసోషియేషన్ అధ్యక్షులు మనోహర్ రెడ్డి, పృధ్వీ, మదన్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్‌పై ఏడు నెలలకే చేతులెత్తేశారు

కూటమి సర్కార్ పై భూమన కరుణాకర్‌రెడ్డి మండిపాటు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : సూపర్ సిక్స్ హామీలపై పచ్చి అబద్ధాలు చెబుతూ కోట్లాది మందిని చంద్రబాబు మోసం చేస్తున్నారని వైసీపీ అధికార ప్రతినిధ భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు.ఎన్నికల హామీలపై బాబు యూటర్న్ ప్రకటనపై మంగళవారం తిరుపతిలోని భూమన స్వగృహంలో మీడియాతో మాట్లాడారు.చంద్రబాబు నాయుడు కోట్లాది మందిని మోసం చేస్తున్నారు.ఎన్నికల ముందు అప్పటి సీఎం జగన్‌పై నిందలు వేశారు.ఎన్ని కష్టాలు వచ్చినా హామీలు అమలు చేస్తామన్నారు.ఇప్పుడు పచ్చి అబద్ధాలు చెబుతూ ఆచరణ సాధ్యం కాదని చెబుతూ కపట నాటకం ఆడుతున్నారు.చంద్రబాబు ప్రజా ద్రోహం, ప్రజలకు పొడిచే వెన్నుపోటు ఎలా ఉంటుందో నీతి ఆయోగ్ సమావేశంలో స్పష్టం చేశారు.సూపర్ సిక్స్ అమలుకు పరిస్థితి లేదు అని,వృద్ధి రేటు 15% పెంచిన తర్వాత ఆలోచిస్తాను అని చెప్పడం దారుణమని అన్నారు.చంద్రబాబు మోసపు హామీలు ఒంటి కన్ను నక్క కథ గుర్తుకు వస్తోంది.సంక్షేమం,అభివృద్ధిని రెండు కళ్లుగా చేసుకుని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన చేశారు.కరోనా సమయంలో కూడా దేశంలో ఆదర్శంగా పాలన సాగించారు.కానీ, చంద్రబాబు మాత్రం ఒంటి కన్ను నక్కలా ఇప్పుడు హామీల గురించి మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే ఐదు లక్షల ఫించన్లు కట్ చేశారు.విద్యుత్ చార్జీలు పెంచము అని చెప్పి రూ.19 వేల కోట్లు ప్రజలు పై విద్యుత్ చార్జీలు పెంచి భారం మోపారు.తల్లికి వందనం కాస్త.. తల్లికి తద్దినంగా మారిపోయింది.అన్నదాత సుఖీభవ కాస్త అన్నదాత అప్పోభవగా మారిపోయింది.ఆడబిడ్డ నిధి పథకం ఆడబిడ్డ ఏడుపు పథకంగా మారిపోయింది.చంద్రబాబు పాలనలో మద్యం ఏరులై పారుతోంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమలలో ఎన్నో అపచారాలు చోటు చేసుకుంటున్నాయి. చంద్రబాబు పాలనలో ఎన్నో అరాచకాలు జరుగుతున్నాయి. ఆరు మంది భక్తులు చనిపోయారు, 60 మంది గాయపడ్డారు, 4 సార్లు కొండపై ఎర్రచందనం దొరికింది.వీఐపీ దర్శన సమయంలో సంప్రదాయ దుస్తులు ధరించి వెళ్ళాలి అనే నిబంధన గాలికి వదిలేశారు.విజిలెన్స్ వ్యవస్థ నిద్ర పోతోంది.అదనపు ఈవో వెంకన్న చౌదరి ఏం చేస్తున్నారు.. సనాతన ధర్మ ఉద్యమ దీక్ష చేపట్టిన పవన్ కల్యాణ్ దీనిపై మాట్లాడాలి. ఆయన ఈ ఏడు నెలల పాలనంతా వంచన, మోసం, దోపిడీతోనే సాగింది.తాను సంపద సృష్టిస్తానని ఎన్నికల్లో చంద్రబాబు చెబితే, అది లోకేష్ కోసమని జనం గుర్తించలేకపోయారు.బాబు మాటలను గుడ్డిగా నమ్మి మోసపోయారు.అందుకే ఇప్పుడు ప్రజల్లో చంద్రబాబు మీద తీవ్రమైన ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి.ఏపీ చరిత్రలో ఇంత తక్కువ కాలంలో వ్యతిరేకత ఎదుర్కొన్న ప్రభుత్వం లేదు.ఈ ప్రభుత్వానికి ప్రజల ముందుకు వెళ్లే ధైర్యముందా అని నిలదీశారు.పవనానంద స్వామి ఏ గుడి మెట్లు కడుతుతున్నారు.చంద్రబాబు అబద్ధాల బుద్ధుడు. చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. తిరగబడే పరిస్థితి వచ్చింది. ప్రజల కోపాగ్నిలో చంద్రబాబు ప్రభుత్వం భస్మం కాకతప్పదు అని భూమన అన్నారు.

విద్యార్థికి జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్స్‌కు

అనుమతి కల్పించిన కలెక్టర్

సమస్యపై స్పందించిన మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని

నారా లోకేష్, పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థి తండ్రి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : జేఈఈ మెయిన్స్ పరీక్ష ఎన్.టి.ఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) చేసిన తప్పిదాల కారణంగా ఒక విద్యార్థి ఎంట్రన్స్ ఎగ్జామ్ రాయలేకపోతున్నాను అంటూ సోషియల్ మీడియాలో వచ్చిన కథనంపై స్పందించిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమాచారం అందిన 30 నుండి 45 నిమిషముల లోపు సమస్యకు పూర్తి పరిష్కారం దొరికినట్లు విద్యార్థి తండ్రి ఆనందం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే... తిరుపతి నగరం ఎంఆర్ పల్లి నారాయణ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఆకుల కృష్ణారెడ్డి, రమాదేవిల కుమారుడు వైష్ణవ రెడ్డి అనే విద్యార్థి జేఈఈ మెయిన్స్ కొరకు ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకున్నాడు.తప్పులు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేసినప్పటికీ అడ్మిట్ కార్డులో పూర్తి పేరు వేరొకరిది రావడంతో ఆవేదన చెందిన విద్యార్థి ఎన్ టి ఏ కు మెయిల్స్ ద్వారా ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు.సమస్య పరిష్కరిస్తామని చెప్పిన ఎన్ టిఏ చివరికి చేతులెత్తేసింది.ఎం ఆర్ పల్లి నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ కు ఈ సమాచారాన్ని మొత్తం వివరించారు. ప్రిన్సిపాల్ హోదాలో ఆయన కూడా పలుమార్లు మెయిల్స్ చేయడం ఫోను ద్వారా వారితో మాట్లాడడం జరిగింది.మంగళవారం ఉదయం 6 గంటలకు చెర్లోపల్లి బైపాస్ వద్దగల ఐయాన్ డిజిటల్ వద్ద సిబ్బందిని విద్యార్థిని భవిష్యత్తు కొరకు మరోసారి కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థి, విద్యార్థి తండ్రి ప్రయత్నించారు.ప్రయోజనం లేకపోవడంతో మీడియాను ఆశ్రయించారు. వారి వద్ద వివరాలను సేకరించి సోషల్ మాధ్యమాలలో షేర్ చేయడం జరిగింది.అంతేకాకుండా మీడియా వారు విద్యార్థికి న్యాయం చేయాలనే మంచి ఉద్దేశంతో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నానికి సోషల్ మీడియా ద్వారా సమాచారం అందించారు.సమాచారం అందిన 30 నుండి 45 నిమిషముల లోపు అందరూ ఒక్కసారిగా స్పందించారు.కలెక్టర్ ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థి తండ్రి తో ఫోన్లో మాట్లాడారు.వివరాలు తెలుసుకున్న మంత్రి లోకేష్ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారికి ఫోను ద్వారా మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించారు.ఒక ఉన్నత అధికారి ఒకరిని చెర్లోపల్లి అయాన్ డిజిటల్ వద్దకు పంపించారు. బాధితులతో పాటు అయాన్ డిజిటల్ వారి వద్దకు చేరుకుని వారి సమస్యను వెంటనే పరిష్కరించారు. మధ్యాహ్నం 3గంటలకు జరుగునున్న జేఈఈ పరీక్షకు ఒంటిగంటకు లోనికి అనుమతించారు.అయాన్ డిజిటల్ వారు ప్రత్యేకంగా విద్యార్థి పేరు పెట్టి పిలిచి లోనికి అనుమతించారు. విద్యార్థి తండ్రి సంతోషం వ్యక్తపరుస్తూ సమాచారం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఐయాన్ డిజిటల్ సెంటర్ కి పంపి విద్యార్థిని జేఇఇ మెయిన్స్ రాసేందుకు ఏర్పట్లు చేయించిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

వైసీపీ నేతల అండదండలతో కబ్జారాయుళ్ళు

నా భూమిని కబ్జా చేస్తున్నారు

విలేకరుల సమావేశంలో బాధితుడు పి.సుబ్రహ్మణ్యం రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : అయ్యా నా భూమిని కొంతమంది వైసీపీ నేతల అండదండలతో దౌర్జన్యంగా వచ్చి కబ్జా చేయడంతో పాటు పోలీసుల, రెవెన్యూ సిబ్బంది కళ్ళ ఎదుటే రాళ్లు నాటుతున్న ఇటు పోలీసులు, అటు రెవెన్యూ అధికారులు సిబ్బంది పట్టించుకోక చూస్తూ ఉండడం దారుణమని తన కుటుంబ సభ్యులతో కలిసి బాధితుడు పి. సుబ్రహ్మణ్యం రెడ్డి తన బాధను చెప్పుకున్నారు.తిరుపతి ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడారు.తనకు తాత నుండి వంశపారంపర్యంగా,తన తల్లి, పిన్నమ్మ ల ద్వారా సంక్రమించిన తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం సి.రామాపురం గ్రామ లెక్క దాఖల సర్వేనెంబర్ 163/1లో 88 సెంట్లు,163/3లో 40 సెంట్లు మొత్తం ఒక ఎకరా 28సెంట్లు భూమిలో మా గ్రామానికి చెందిన కొల్లంగుంట రామ్మూర్తి రెడ్డి అతని కుమారుడు నరేంద్ర బాబు రెడ్డి ఇద్దరూ కలిసి రెవెన్యూ,పోలీసుల అధికార సిబ్బంది సహాయ సహకారాలతో దగ్గరుండి వైసీపీ నేతల ప్రోద్భలంతో పై సర్వే నెంబర్ 163/1లో 14 సెంట్లుకు సంబంధించిన నా భూమిని కబ్జా చేశారు.అంతే కాకుండా వాళ్ళ ఎదుటే రాళ్లు నాటడంతో పాటు గ్రావెల్ ఎర్రమట్టి తోలి చెట్లు నాటడం బాధాకరమన్నారు.నా దగ్గర ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించి నాకు న్యాయం చేయాలని ఇటు రెవెన్యూ అధికారులను సిబ్బందిని అటు పోలీసులకు వినతి పత్రాలు అందజేసిన వారికి చెబుతున్న ఎవరు పట్టించుకోక వైసీపీ నేతలు కబ్జాదారుల పక్కనే వారు మాట్లాడడం బాధాకరమన్నారు.అక్కడ జరుగుతున్న అన్యాయాన్ని నేను నా కుటుంబ సభ్యులు అడ్డుకుంటే మిమ్మల్ని చంపివేస్తామని రెవెన్యూ పోలీసుల ఎదుట కబ్జారాయుళ్లు యదేచ్ఛగా చెబుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని తన బాధను వ్యక్తం చేశారు.దీనికి సంబంధించి కోర్టులో కేసు జరుగుతున్న వైసీపీ కబ్జారాయిలు వారి ఇష్టారాజ్యంగా ఇలా చేయడం ఏమిటని ప్రశ్నించారు.ఇకనైనా తిరుపతి జిల్లా ఎస్పీ,కలెక్టర్ వెంటనే స్పందించి నాకు,నా కుటుంబ సభ్యులకు వారి నుండి ప్రాణ రక్షణ కల్పించడంతో పాటు నా పత్రాల ప్రకారం నాకు నా భూమిని సర్వే చేసి ఇవ్వగలరని కోరుతున్నాను.నాకు ఆరోగ్యం కూడా సరిగా లేదు.అది అలుసుగా తీసుకొని నా భూమిని యదేచ్ఛగా వైసీపీ నేతలు కబ్జా చేస్తున్నారు.కావున నా మీద దయ ఉంచి ఉన్నత అధికారులు వెంటనే స్పందించి నాకు న్యాయం చేయడంతో పాటు నాకు నా కుటుంబ సభ్యులకు కబ్జారాయిలు వైసీపీ నేతలు నుండి ప్రాణ రక్షణ కల్పించాలని కోరారు.

PUBLIC NOTICE

NOTICE DOCUMENTS MISSING

Notice hereby given that 1.The Registered original land document No.4731/2020 pertaining to P.S. Nagaraju 2.SBI-Vkota branch 12725 cheques bearing No.866001 to 866050 and 775552 to 775576 and 775581 to 775650 belonging to P.N Chayaprasad, KGF Main Road, opp market yard, Vkota, Chittoor Dist. Are either found missing or lost at Bethmangala. The Article report is also filed by Mr. P.N. Chayaprasad in Kolar unit under the lost Report No. 1446640/2025. If anybody is found in possession of above said documents, they are requested to handover the same to Mr. P.N. Chayaprasad or P.N. Nagaraju (9441451212) at Vkota.

K. Prakash, Advocate

Vishnu Nilaya, # 271, Narayana PU College Road, Kempegowda Main Road, Dasarahalli, H.A. Farm Post, Bangalore-560 024. Mob: 9448808577

టిటిడి రోడ్ల మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలి

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర -తిరుపతి : నగరంలో టిటిడి నిర్వహణలోని 19 రోడ్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. రుయా ఆస్పత్రి సర్కిల్ నుంచి అన్నారావు సర్కిల్, కపిలతీర్థం నుంచి లీలామహల్ సర్కిల్, మంగళం రోడ్డు, లక్ష్మీపురం సర్కిల్, ఎయిర్ బైపాస్ రోడ్డు మీదుగా ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరిశీలించారు. 19 రోడ్లలో పలు చోట్ల గుంతలు పడి ఉండటంతో పాటు పుట్ పాత్ లు ఆక్రమణలు జరిగి ఉండటాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. రోడ్డు మరమ్మత్తు పనుల పూర్తికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. జీవకోన నుంచి వచ్చే డ్రైనేజి నీరు వినాయక సాగర్ లో కలవకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆయన ఆదేశించారు. రుయా ఆస్పత్రి నుంచి అన్నారావు సర్కిల్ మార్గంలో ట్రీకటింగ్ ను వెంటనే చేయించాలని ఆయన ఆదేశించారు. అలాగే సెంటర్ బ్యూటిఫికేషన్ కూడా చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు, స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా రోడ్లను తయారు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడికి చెందిన సివిల్, ఎలక్ట్రికల్ ఇంజినీర్లతో పాటు అటవీ శాఖ అధికారులు,తుడ, మున్సిపల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

పైప్ లైన్ మరమ్మత్తుల నిమిత్తం

30 న తాగునీటి సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి నగరానికి తాగునీరు అందించే పైప్ లైన్ మరమ్మత్తుల నిమిత్తం ఈ నెల 30 వ తేదీ గురువారం నీటి సరఫరా ఉండదని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. తిరుపతి నగరానికి నీటి సరఫరా చేయు తెలుగు గంగ హెడ్ వాటర్ వర్క్స్ మెయింటెనెన్సు చేయుటలో భాగంగా రామాపురం పంప్ హౌస్ నుండి బత్తనయ్య కాలనీ వరకు ఉన్న 1100 యం.యం. డయా పంపింగ్ మెయిన్, అనాసంపల్లి గ్రామం వద్ద 1100 యం.యం. డయా పి.యస్.సి. పంపింగ్ మెయిన్, మంగళం పంపింగ్ స్టేషన్ ఎదురుగా గల 1200 యం.యం. డయా పి.యస్.సి. పంపింగ్ మెయిన్ పైపులైన్లు మరమ్మత్తులు అయ్యాయని తెలిపారు. ఆ పైపులైన్లు మార్పించుట, మరమ్మతులు చేపట్టనున్నామని తెలిపారు. ఈనెల 30 వ తేదీ గురువారం మరమ్మత్తులు చేయనున్న కారణంగా నీటి సరఫరా ఉండదని తెలిపారు. ప్రజలు సహకరించాలని కమిషనర్ ఎన్.మౌర్య ఆ ప్రకటనలో కోరారు.

ఉత్పత్తి మైలురాయికి చేరిన అరుణ్ ఐస్ క్రీమ్స్

విశాలాంధ్ర - తిరుపతి: హాట్సన్ అగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ ఐస్ క్రీమ్స్ బ్రాండ్ అరుణ్ ఐస్ క్రీమ్స్, గోవిందపూర్ ఫెసిలిటిలో రోజుకు 1.27 లక్షల కిలోల ఐస్ క్రీమ్స్ ఉత్పత్తి చేస్తూ ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీర్చడంలో కంపెనీ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. 2022లో స్థాపించబడిన గోవిందపూర్ ప్లాంట్ 113 ఎకరాలను విస్తరించి ఉంది. ఇది భారతదేశంలో అతిపెద్ద ఐస్ క్రీమ్ తయారీ యూనిట్‌గా గుర్తింపు పొందిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ ప్లాంట్ అత్యాధునిక రోబోటిక్ సాంకేతికతతో పాటు అదునాతన పరికరాలను కలిగి ఉందన్నారు. హాట్సన్ అగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ ఛైర్మన్ ఆర్.జి.చంద్రమోగన్ ఉత్పత్తి మైలురాయిని చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. గోవిందపూర్ ఫ్యాక్టరీలో కిడ్స్ అడ్వెంచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం ద్వారా, మా విజయగాథను పంచుకో వడంతో పాటు యువత మనసుల్లో విలువైన అనుభవాలను సృష్టించగలిగామన్నారు.

అడవిలోకి చొరబడుతున్న వ్యక్తి అరెస్ట్

సానిపాయ అటవీ ప్రాంతంలో అరెస్టు చేసిన రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్

విశాలాంధ్ర - తిరుపతి: అన్నమయ్య జిల్లా సానిపాయ అటవీ ప్రాంతంలో చొరబడుతున్న కొందరు వ్యక్తులను అడ్డుకున్న రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్ ఒక వ్యక్తిని అరెస్ట్ చేసింది. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్ సుబ్బారాయుడు సూచనలు మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డి కి చెందిన ఆర్ ఎస్ ఐ టి. విష్ణు వర్ధన్ కుమార్ టీమ్, స్థానిక ఎఫ్‌బీఓ జీ. అనిల్ కుమార్ సహకారంతో అన్నమయ్య జిల్లా సానిపాయ కేంద్రం నుంచి కూంబింగ్ చేపట్టారు. జాండ్రపెంట ఫారెస్టు బీటు పరిధిలో కొరతుకోన వద్ద కొందరు వ్యక్తులు అడవిలోకి చొర బడేందుకు ప్రయత్నం చేయగా, టాస్క్ ఫోర్స్ సిబ్బంది చుట్టుముట్టారు. అయితే వారిలో అందరూ పారిపోగా ఒక వ్యక్తి పట్టుబడ్డారు. అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తీ గా గుర్తించారు. అతనిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ కేసును ఎస్ ఐ రఫీ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టండి

భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడండి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భారతి

విశాలాంధ్ర -చిత్తూరు: మానవ అక్రమ రవాణా నియంత్రణకు కృషి చేయడంతో పాటు, మహిళా చట్టాలు హక్కులపై స్వయం సహాయక సంఘ సభ్యులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భారతి తెలిపారు. మంగళవారం డిఆర్డిఏ జిల్లా సమాఖ్య సమావేశంలో మానవ అక్రమ రవాణా పిల్లల సంరక్షణ అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమెముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం సహాయకసంఘం ఏర్పాటుతో కొంతవరకు గ్రామీణ మహిళల్లో చైతన్య వచ్చిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలన్నారు, అయితే కేవలం ఆర్థిక అంశాలకే స్వయం సహాయ సంఘాల సభ్యులు పరిమితం కాకుండా సమాజంలో ఉన్న రుగ్మతులను నిర్మూలించడానికి కృషి చేయాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టపరంగా పలు అంశాలపై స్వయం సహాయక సంఘ సభ్యులకు అవగాహన ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు కొంతవరకు మనోధైర్యం ఉంటుందన్నారు. నేడు కొందరు సులభ మార్గంలో డబ్బు సంపాదించాలన్న దృకృథంతో పెడదోవ పడుతున్నానని దీంతో తమ జీవితాలు నాశనం అవుతాయన్న విషయాన్ని గ్రహించలేక పోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో మానవ అక్రమ రవాణా, మిస్సింగ్ కేసులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి వీటి నివారణకు చర్యలు చేపట్టిందన్నారు. ప్రధానంగా మానసికంగా పరిపక్వతలేకపోవడం, ఆర్థిక సమస్యలు, వరకట్నం వేధింపులు బలవంత వివాహాలే మిస్సింగ్ కేసులకు కారణం అవుతున్నాయని తెలిపారు, అలాగే కొందరు మాయమాట చెప్పి విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి మోసగిస్తున్నారని ఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల నడవడికపై నిఘా ఉంచాలని చెప్పారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల పిల్లల్లో అవగాహన కల్పించాలన్నారు. వస్త్రాలంకరణ కూడా కొన్ని దుర్ఘటనలకు ఆస్కారం అవుతాయన్న విషయాన్ని తల్లిదండ్రులను గుర్తించాలన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులకు చట్టాలపై కొంతవరకు అవగాహన ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో మహిళలపై అఘాయిత్యాలను కొంతవరకు నియంత్రించే అవకాశం ఉందన్నారు. ఇందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ మహిళల అక్రమ రవాణా నియంత్రణకు సంఘ సభ్యులు కృషి చేయాలి అన్నారు. మహిళా చైతన్యాన్ని ఎవరు నియంత్రించలేరని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను సంఘాల సభ్యులు చైతన్యవంతులు చేయాలన్నారు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి వెంకటేశ్వరి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను క్రమశిక్షణతో పెంచడంతోపాటు వారిపై నిత్యం నిఘా ఉంచాలన్నారు. దిశ డి.ఎస్.పి విజయ్ శేఖర్ మాట్లాడుతూ మహిళా చట్టాలు హక్కులు అంశాలపై స్వయం సహాయ సంఘ సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో ఎస్ ఎస్ ఏ అధికారి నర్సోత్తమ్ రెడ్డి, ఐసిడిఎస్ నోడల్ అధికారి జయంతి ,డిసిపిఓ సుబ్రమణ్యం, దిశా ఎస్సై నాగ సౌజన్య, ఫైనాన్స్ డిపిఎం రవి, ఏపీఎం లు సుబ్బారెడ్డి, మధు, అరుణ, జిల్లా సమాఖ్య ప్రతినిధులు స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కర్రలు, కత్తులతో పరస్పరదాడులు

-నలుగురికి గాయాలు



విశాలాంధ్ర-కార్వేటినగరం: ప్రభుత్వ భూమి వివాదంలో కూటమినాయకులు పర్సప దాడులు చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ముక్కురవానిపల్లి పంచాయతీ గంగమాంబాపురం గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. సీ.ఐ హనుమంతప్ప కథనం మేరకు వివరాలిలా... గ్రామానికి సమీపంలో సర్వేనెంబర్ 202/5లో సుమారు మూడు ఎకరాల ప్రభుత్వాని లోకనాథరెడ్డి సాగు చేస్తున్నారు. ఈ విషయమైన పలుమార్లు రెవిన్యూ అధికారులు హెచ్చరించినా పంట్టించుకోక పోగా, వారికి ప్రభుత్వం తరపున నోటీసులు పంపడం జరిగిందన్నారు. అయితే అదే భూమిలో కొంత స్థలాన్ని, గ్రామస్తులు కొనేళ్లుగా శ్మశాన వాటికల వాడుకుంటూ కర్మక్రియలు జరుపుకుంటూ వస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి కర్మక్రియలు జరుపుకోవడానికి అదే గ్రామంలోని టీడీపీ నాయకుడు మహేష్తో కలిసి సన్నధం చేస్తున్నట్లు సమాచారం అందుకున్న లోకనాథరెడ్డి తమ భూమిలో కర్మక్రియలు నిర్వహించకూడదని హెచ్చరికలు చేయడంతో గ్రామస్తులు మండల తహసిల్దార్కు సమాచారం అందించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న తహసీల్దార్ ప్రభుత్వ భూమిలో కర్మక్రియలు జరుపుకోవచ్చని చెప్పడంతో ఆగ్రహానికి గురైన లోనాథరెడ్డి టీడీపీ నాయకుడు మహేష్పై దాడికి దిగాడు. దీంతో అక్కడే ఉన్న తహసీల్దార్ పోలీసులకు సమాచారం అందించి వెళ్లి పోయారు. అయితే చిలికి చిలికి గొడవ తారాస్థాయికి చేరుకోవడంతో జనసేన నాయకుడు లోకనాథరెడ్డి, సోదరుడు ప్రసాద్ వారి కుటుంబ సభ్యులు మహేష్ ఇంటి వద్దకు చేరుకుని కత్తులు, కర్రలతో దాడి చేసి రాళ్లు రువ్వారు.అదే విధంగా లోకనాధరెడ్డి సోదరుడు ప్రసాద్ కారుతో టీడీపీ నాయకుడ్ని డీకొంట్టేందుకు దూసుకొచ్చినట్లు సమాచారం. దీంతో స్థానికులు గొడవను సద్దుమణిగించడానికి యత్నించిన వారిపై కూడా దాడి చేసి గాయపరిచారు. ఈ దాడులలో టీడీపీకి చెందిన మహేష్కు ముఖంపై గాయాలైంది. అదేవిధంగా స్థానికులైన రమేష్, బాలవర్ధన్రాజు, మోహన్ ప్రియకు గాయాలైనట్లు సీ.ఐ తెలిపారు. దీంతో ఇరువర్గాలు పిర్యాధులు చేయడంతో విచారించి కేసునమోదు చేస్తామన్నారు. గంగమాంభాపురం గ్రామంలో అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రాత్రి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కూడా పేర్కొన్నారు.

వీధి విక్రయదారుల ఫెడరేషన్

తిరుపతి నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - తిరుపతి: ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయధారుల కార్మిక ఫెడరేషన్ తిరుపతి నగర మహా సభలో పలు తీర్మానాలు వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ ప్రకటించారు. వీధి వ్యాపారుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. గేట్ వసూళ్ళు పూర్తిగా నిషేధించాలి, వీధి వ్యాపారులకు రక్షణ కల్పించి వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు చేసి వ్యాపార అభివృద్ధి కోసం ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. ఈ మహాసభ లో ఏఐటియుసి నగర అధ్యక్ష కార్యదర్శులు కేవై రాజా, యన్ డి. రవి తదితరులు పాల్గొన్నారు.అనంతరం నూతన తిరుపతి నగర సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయధారుల కార్మిక ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులుగా యన్ డి .రవి అధ్యక్షులు ముని బాలాజీ, ప్రధాన కార్యదర్శిగా ఎం శ్రీనివాసులు వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గా డి.సరితమ్మ, కోశాధికారిగా ఎన్ శ్యామ్ కుమార్, ఉపాధ్యక్షులు గా -రామ్మూర్తి, అహ్మద్ భాషా, కాంచనమ్మ, వెంకటరమణ, ఎం విజయ్ కుమార్, శంకర్,సహాయ కార్యదర్సులుగా - రమేష్, దీపక్, తులసీరామ్, సంజీవయ్య, ఎల్ మల్లై, హరి సమితి సభ్యులుగా 18 మందిని ఎన్నుకున్నట్లుగా వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ ప్రకటించారు. పలు తీర్మానాలను కూడా ఈ మహాసభ ఆమోదించింది.

వీధి వర్తక వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐటియుసి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వీధి వ్యాపారుల ముఖ్యుల సమావేశం జనార్ధన్ అధ్యక్షతన మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఎస్ మణి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారుల చట్టం ప్రకారం వీధులలో వ్యాపారం చేస్తున్న ప్రతి ఒక్కరిని గుర్తించి వాళ్ళకి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని వీధి వ్యాపారుల చట్టం చెబుతున్నప్పటికీ శ్రీకాళహస్తి పట్టణంలో ఇంతవరకు గుర్తింపు కార్డులు మంజూరు చేయకపోవడం చాలా బాధాకరమన్నారు.అదేవిధంగా ఈ పట్టణం నందు తొలగించిన వీధి వ్యాపారులకు మౌలిక సదుపాయాలతో కూడిన వెండింగ్ జోన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి వీధి వ్యాపారుల పట్టణ కమిటీని కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలియజేశారు.స్థానిక ఎమ్మెల్యే గారు కూడా వీధి వ్యాపారుల సమస్యలపై స్పందించి సౌకర్యాలు అందించడంలో సహాయ సహకారాలు అందించాలని వీధి వ్యాపారుల సంఘం గా ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశం అనంతరం మున్సిపల్ కమిషనర్ గారిని కలిసి వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశంలో వీధి వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షులు మునేంద్ర ,ఏఐటీయూసీ నాయకులు గోపి, మురళి, వీధి వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షులు మునేంద్ర, రమేష్, ఎస్.కె లతీఫ్, పద్మావతి, రాజేందర్, కృష్ణయ్య,లావణ్య పాల్గొన్నారు

సాధనతోనే పదవ తరగతిలో మంచి మార్కులు :ఆర్జెడి

విశాలాంధ్ర - తిరుపతి: అందుబాటులో ఉన్న వివిధ రకాల పదవ తరగతి సంబంధ పుస్తకాల్లోని విషయాలను సాధన చేయడం ద్వారానే మంచి మార్కులు సాధించవచ్చని పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఆర్జెడి కే శామ్యూల్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పట్నూల్ వీధిలోని నగరపాలక పాఠశాల లో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) ఆధ్వర్యంలో ప్రచురించిన పదో తరగతి స్టడీ మెటీరియల్ ను ఆవిష్కరించారు. పదవ తరగతి విద్యార్థులు ఆయా సబ్జెక్టులపై పట్టు సాధించాలంటే మాదిరి ప్రశ్నాపత్రాలను సాధన చేయాలన్నారు. అనుభవజ్ఞులైన విషయ నిపుణులచే ఎస్టియు రూపొందించిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎస్ టి యు రాష్ట్ర నేత గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే దాతల ద్వారా వివిధ జిల్లాల్లో 25వేల మంది పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను ఎస్టియు ద్వారా అందించామన్నారు. రాష్ట్ర నేత కే ధనుంజయ నాయుడు మాట్లాడుతూ సాధారణ విద్యార్థులు స్టడీ మెటీరియల్ లోని మాదిరి ప్రశ్నాపత్రాలను సాధన చేయడం ద్వారా పదవ తరగతిలో ఉత్తీర్ణత పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే జగన్నాథం, జిల్లా నాయకులు మునికృష్ణమనాయుడు, చిట్టిబాబు, డివిజన్ కన్వీనర్ సి.వాసు నగరపాలక ఎస్ టి యు అధ్యక్షులు మురళీకృష్ణ నాయకులు గిరి ,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వీధి వర్తక వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐటియుసి

ఘనంగా 4వ వీధి వర్తక వ్యాపార సంఘం మహాసభలు

విశాలాంధ్ర - తిరుపతి: ఏఐటియుసికి అనుబంధంగా ఉన్న వీధి వర్తక వ్యాపార కార్మిక ఫెడరేషన్ తిరుపతి నగర 4 వ మహాసభలు నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ నందు జరిగాయి ఈ మహాసభలకు ముఖ్యఅతిథులుగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ వీధి వర్తక వ్యాపారస్తులపై కూటమినేతల దౌర్జన్యాలు దుర్మార్గాలు చాలా ఎక్కువ అయిపోతున్నాయని ఫుట్పాతుల మీద వ్యాపారం చేసుకుంటున్నా వారి దగ్గర నుండి దందాలు వసూలు చేస్తున్నారని వీటిని అరికట్టడంలో తిరుపతి శాసనసభ్యులు మున్సిపల్ కమిషనర్లు విఫలమయ్యారని వారు ఆరోపించారు 2014 వీధి వర్తక వ్యాపార చట్టం భారత పార్లమెంటులో ఆమోదించబడిన చట్టాన్ని అమలు చేయవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని కూటమి నేతల ఒత్తిడితో అధికారులు ప్రధాన కూడలిలో బలవంతంగా ఎత్తించే ప్రయత్నం చేస్తున్నారని తరువాత నాయకులు చెప్పారని.తదనంతరం ర్యాలీగా మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి వీధి వర్తక వ్యాపార కార్మిక ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి సిపిఐ నగర కార్యదర్శి జెల్లా విశ్వనాథ్ లు మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులకు అండగా ఎర్రజెండా ఏఐటియుసి ఉంటుందని ఏ ఒక్క వ్యాపారస్తులు జోలికి వెళ్లిన పోలీస్ అధికారులు ట్రాఫిక్ అధికారులు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెళ్లి దౌర్జన్యం చేసిన ఏఐటీయూసీ చూస్తూ ఊరుకోదన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, బాలాజీ, సుధాకర్, సరితమ్మ, శ్యాం కుమార్, కాంచనమ్మ, విజయ్ కుమార్, రమేష్, పెంచలమ్మ, అహ్మద్ భాషా, రూప తదితరులు పాల్గొన్నారు.

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో

వైభవంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఫిబ్రవరి 4న రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం మంగళవారం వైభవంగా జరిగింది. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి ఉదయం 6 నుండి 9 గంటల మధ్య కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంను ఏడాదికి నాలుగు సార్లు నిర్వహిస్తారు. రథసప్తమి, పవిత్రోత్సవాలు, వసంతోత్సవాలు, బ్రహ్మోత్సవాలకు ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని చేపడుతారు.

8 పరదాలు అమ్మవారికి బహుకరణ:

హైదరాబాద్ కు చెందిన వెంకట రామ ప్రసాద్ శర్మ దంపతులు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం 8 పరదాలను బహుకరించారు. ఈ పరదాలను డిప్యూటీ ఈవో గోవిందరాజన్, అర్చకులు బాబు స్వామికి దాత అందజేశారు. అమ్మవారి గర్భాలయంలో పరదాలను అలంకరించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేశ్, ఆలయ ఇన్పెక్టర్లు చలపతి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 4న రథసప్తమి

తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఫిబ్రవరి 4న మంగళవారం రథసప్తమి సందర్భంగా ఉదయం 7 గంటలకు సూర్యప్రభ వాహనంతో వాహనసేవలు ప్రారంభమ వుతాయి. అప్పటి నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అమ్మవారు హంస, అశ్వ, గరుడ, చిన్నశేష వాహనాలపై ఊరేగనున్నారు. సాయంత్రం 3.30 నుండి 4.30 గంటల వరకు స్నపనతిరుమం జనం నిర్వహిస్తారు. సాయంత్రం 6 - 7 గం.ల మధ్య చంద్రప్రభ వాహనం, రాత్రి 8.30- 9.30 గంటల వరకు గజ వాహనాలను అధిష్టించి అమ్మవారు దర్శనమిస్తారు. రథసప్తమి కారణంగా ఫిబ్రవరి 4న ఆలయంలో శ్రీ అమ్మవారి ఆలయంలో నిర్వహించే ఆర్జిత కల్యాణోత్సవం, కుంకుమార్చన, ఊంజల్ సేవ, వేదాశీర్వచనం సేవలతోపాటు బ్రేక్ దర్శనాన్ని రద్దు చేయడ ౦మైనది.శ్రీ సూర్యనా రాయణస్వామి వారి ఆలయంలో తిరుచానూ రులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామివారి ఆలయంలో ఉదయం 6 నుండి 7 గంటల వరకు స్వామివారు అశ్వవాహనాన్ని అధిష్టించి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు.

శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో

ఘనంగా ప్రారంభమైన అధ్యయనోత్సవాలు

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో మంగళవారం రాత్రి అధ్యయనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 20వ తేదీ వరకు అద్యయనోత్సవాలు జరుగనున్నాయి. మాఘ మాసంలో ఆలయంలో దివ్యప్రబంధాన్ని పారాయణం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ప్రతిరోజూ రాత్రి 7.15 గంటలకు ఆలయంలోని కల్యాణ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామివారిని, సేనాధిపతి వారిని, ఆళ్వార్లను వేంచేపు చేస్తారు. వారి సమక్షంలో దివ్యప్రబంధాన్ని పారాయణం చేస్తారు.ఇందులో భాగంగా ఫిబ్రవరి 7న చిన్నశాత్తుమొర, ఫిబ్రవరి 13న ప్రణయ కలహోత్సవం, ఫిబ్రవరి 17న పెద్ద శాత్తుమొర నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణా రెడ్డి, సూపరింటెండెంట్ శేషగిరి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనం జయ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

మురుగునీరు సజావుగా వెళ్ళేలా

చెత్త తొలగించండి:కమిషనర్

విశాలాంధ్ర -తిరుపతి : నగరంలో అన్ని కాలువల్లో మురుగునీరు సజావుగా వెళ్లేలా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని ఖాదీకాలని, ప్రకాశం పార్కు రోడ్డు, శివజ్యోతి నగర్ తదితర ప్రాంతాలను కార్పొరేటర్లు శేఖర్ రెడ్డి, అనీష్, ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని మురుగునీటి కాలువల్లో చెత్త వల్ల నీరు ఆగి పోతున్నాయని అన్నారు. దీని వలన దోమలు పెరిగిపోతున్నాయనే పిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. కాలువల్లో చెత్త ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. అక్కడక్కడ పెద్ద కాలువల్లో గ్యాంగ్ వర్క్ చూపించాలని అధికారులకు సూచించారు. పాడైన కాలువలు మరమ్మతులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలనే ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు, ప్రజలు మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని, కాలువల్లో వేయొద్దని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. రమణ, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.

కల్లు గీత కార్మికులకు మద్యం షాపులు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2 మద్యం షాపులు కేటాయించినట్లు ఎక్సైజ్ శాఖ పుత్తూరు సీఐ మురళీమోహన్ తెలిపారు. పుత్తూరు మున్సిపాలిటీకి ఒకటి నారాయణ వనం మండలం కి ఒకటి వంతున రెండు షాపులు కేటాయించినట్లు మీడియా సమావేశంలో సిఐ తెలిపారు పుత్తూరు మున్సిపాలిటీకి గౌడ, నారాయణవనం మండలానికి ఈడిగ కేటగిరీలను కేటాయించినట్లు వివరించారు. తిరిగి చెల్లించబడని అప్లికేషన్ ఫీజు రెండు లక్షలు చలానా లేక డిడి రూపంలో చెల్లించాలని తెలిపారు. క్యాస్ట్, నేటివిటీ సర్టిఫికెట్లను అప్లికేషన్ తో పాటు ఫిబ్రవరి 5వ తేదీ లోపు పుత్తూరు ఎక్సైజ్ స్టేషన్లో సమర్పించాలని తెలిపారు.

నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలను జారవిడుచుకోవద్దు

ఉద్యోగ మేళా కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్

విశాలాంధ్ర-సత్యవేడు: నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలను జారవిడుచుకోవద్దని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత అధ్యక్షతన జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ, డిఆర్డిఏ,సిడాప్ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం సత్యవేడు ప్రాంతంలో పారిశ్రామీకరణ వేగంగా జరుగుతున్నట్టు చెప్పారు. ఇప్పటికే వివిధ కంపెనీలు నడుస్తుండడంతో ఉద్యోగ అవకాశాలు అపారంగా ఉన్నాయన్నారు. అందువల్ల నిరుద్యోగులైన యువతీ యువకులు ఈ అవకాశాలను అందుపుచ్చుకోవాలన్నారు. వారి వారి అర్హతకు సంబంధించి ఉద్యోగాలలో చేరి నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను అధికమించడానికి ప్రభుత్వం ప్రతి నెల ఉద్యోగ మేళాలను కంపెనీ ప్రతినిధులతో నిర్వహిస్తున్నట్టు గుర్తు చేశారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. తదనంతరం వీల్స్ ఇండియా ప్రతినిధి ఆకాష్,బ్లూస్టార్ హెచ్ఆర్లు మోనిషా, రాజశేఖర్,ముత్తూట్ గ్రూపు ప్రతినిధులు రాజశేఖర్,జానకిరామ్,ఏరియాస్ ఆగ్రో కంపెనీ ప్రతినిధులు మధు నాగరయ్య తదితరులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఉద్యోగ మేళాకు 44 మంది హాజరైనట్టు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల స్కేల్ ఆఫ్ కోఆర్డినేటర్ చైతన్య చక్రవర్తి పేర్కొన్నారు. కంపెనీ ప్రతినిధులు వీరి అర్హత సంబంధించిన సర్టిఫికెట్లను పరిశీలించి ఇంటర్వ్యూ జరిపి పలువురిని ఎంపిక చేశారు. శ్రీసిటీ ఎస్డిఓ మురళీకృష్ణ పర్యవేక్షణలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు ఉద్యోగమేళ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్యామాల్ అరవింద్, ప్లేస్మెంట్ అధికారి హన్స,పలువురు నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలు,ట్రాఫిక్ సేఫ్టీ, నేరాలపై

విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై

విశాలాంధ్ర బాలాయపల్లి : సైబర్, ట్రాఫిక్ సేఫ్టీ,తదితర నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని బాలాయపల్లి ఎస్ ఐ కె. గోపి అన్నారు. జయంపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె. గోపి మాట్లాడుతూ.. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు నేరగాళ్లు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మహిళలు, చిన్న పిల్లలపై నేరాలు ఎక్కువయ్యాయన్నారు. విశృంకల పాశావికమైన ఆలోచనల విధానాల వలన ఇటువంటివి చోటు చేసుకుంటున్నాయని, వీటి కట్టడికి చట్టాల ద్వారానే కాక మానవుల మనస్సుల్లో మార్పు రావాలన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పిస్తూ మైనర్ బాలికలు, బాలురు వాహనాలను నడుపవద్దని తెలిపారు. వారి తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇస్తే వారిపై చట్టప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపవద్దని, ద్విచక్ర వాహనాలను హెల్మెట్ లేకుండా, కారును సీట్ బెల్టు లేకుండా నడవపద్దని సూచించారు. అతి వేగంతో వాహనం నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిబంధనల కు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి వి.రమణయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

ఏనుగుల సమస్య పట్టించుకోరా ?

అటవీ శాఖ అధికారులపై పులివర్తి నాని ఆగ్రహం - ప్రభుత్వాధికారులు తీరు మార్చుకోవాలని హితవు

గంజాయి నిర్మూలనలో విఫలమైన ఎక్సైజ్ అధికారుల తీరుపై అసహనం

విశాలాంధ్ర -పాకాల : ఏనుగులు రైతులు సాగుచేసిన పంటలను నాశనం చేస్తున్నా అటవీ శాఖ అధికారులు పట్టించుకోరా అంటూ వారిపై చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సభ్యసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పులివర్తి నాని అటవీ శాఖఅధికారుల తీరుపై మండి పడ్డారు. మండలంలోని పది పల్ల బయలు గ్రామ సమీప ప్రాంతాలలో ఏనుగులు రైతుల పంటలు ధ్వంసం చేసి విపరీతంగా నష్టం కలిగిస్తున్నా దానిని అరికట్టడంలో అటవీశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, పంట నష్టపోయిన రైతులకు గత రెండు సంవత్సరాల నుండి నష్టపరిహారం సైతం అందలేదన్నారు. అంతేకాకుండా ముఖ్యమైన మండల సర్వసభ్య సమావేశానికి అటవీ శాఖ ఉన్నతాధికారులు హాజరు కాకుండా కిందిస్థాయి ఉద్యోగులను పంపుతున్నారని వీటివలన సమావేశంలో ప్రస్తావించిన అటవీ శాఖ కు సంబంధించిన సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు.రైతులు తమ సొంత అవసరాలకై తమపొలాలలోని టేకు, వేప చెట్లు కొసుకొని తీసుకు వెళ్తుంటే జరిమానా విధించడంలో చూపిస్తున్న శ్రద్ధ ఏనుగుల సమస్యపై ఎందుకు చూపడం లేదంటూ ప్రశ్నించారు. మండల సర్వసభ్య సమావేశానికి అటవీ శాఖ ఉన్నతాధికారుల గైర్హాజరుపై జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయాలంటూ ఎంపీడీవోకు సూచించారు. పాకాల మండలంలోగంజాయిని నిర్మూలించడంలో విఫలమవుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో పాల్గొన్న ఎక్సైజ్ ఎస్సై మాట్లాడుతూ పాకాల మండలంలో నాటు సారా , అక్రమ మద్యం , గంజాయి అమ్మకాలు అరికట్టామంటూ చెపుతున్న సమయంలో ఎమ్మెల్యే కలుగజేసుకొని నేటికీ మండలంలోని మొగరాల ప్రాంతంలోగంజాయి అమ్మకాలు సాగుతున్నాయని తనను చూపించమంటారా , తాను చూపితే పట్టుకుంటారా అంటూ ఎస్సైని ప్రశ్నించారు. గంజాయి యువకుల జీవితాలను నాశనం చేస్తున్నా దానిని నిర్మూలించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు బాధ్యత రాహిత్యంగా విధులు నిర్వహిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్రజలు చెల్లించిన పన్నులను జీతాలుగా జీతాలుగా తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులు ప్రజల కోసం బాధ్యతగా పనిచేయాలని సూచించారు. సమావేశం సందర్భంగా ప్రస్తావించిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేసేందుకై మండలంలో అందుబాటులో ఉన్న స్థలాలను పరిశీలించాలని ఇన్చార్జి తహా సిల్దార్ సంతోష సాయి ని ఆదేశించారు. మండలంలో రోడ్డు సౌకర్యాలను మెరుగుపరిచేందుకై రోడ్ల మరమ్మత్తులు పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. సుబ్రహ్మణ్యస్వామి దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం రోడ్డు సౌకర్యాలను మెరుగుపరుస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. అడవి పల్లి రిజర్వాయర్ నుండి పాకాల మండలానికి నీరు తెచ్చి మండలాన్ని సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే ఎంపీ చొరవ తో 700 కోట్ల రూపాయలు వ్యయంతో పాకాల లో రైల్వేకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులు జరగనున్నాయని ఇవి జరిగితే పాకాల మండలం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు తమ శాఖల పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం జడ్పిటిసి పద్మజా రెడ్డి , ఎంపీడీవో అరుణ, ఇన్చార్జ్ తహసిల్దార్ సంతోష్ సాయి , సర్పంచ్ లు , ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ఎంఆర్ఓ, ఎంపిడిఓలను

సన్మానించిన గాలి మురళి నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విధి నిర్వహణలో ఉత్తమ సేవలు కనబరిచిన తొట్టంబేడు మండల తహసిల్దార్ మధుసూదన్ రావు, మండల అభివృద్ధిఅధికారి పి.సురేంద్రనాథ్ లు గణతంత్ర దినోత్సవం నాడు తిరుపతిలోని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు దుశ్శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని, ఇంకా మరెన్నో ఉత్తమ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు గ్రామ ఇన్ఛార్జి భాస్కర్ ముదిరాజ్, మణి, సుబ్రహ్మణ్యం తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పశు సంరక్షణ కోసమే ఆరోగ్య శిబిరాలు

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని దిగువపల్లి పంచాయతీలో మాదం వారి పల్లి మేకల వారి పల్లిగ్రామం నందుగ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు పశు వైద్య ఆరోగ్య శిబిరాలు ఈనెల 31వ తేదీ వరకు అన్ని పంచాయతీల్లోనూ శిబిరాలు నిర్వహిస్తారని పుంగనూరు అసిస్టెంట్ డైరెక్టర్ మనోహర్ తెలిపారు. మంగళవారం పుదిపట్లపశువైద్యాధికారి దినేష్ రెడ్డిఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు .చుట్టుపక్కల గ్రామపంచాయతీ నుంచి అధిక సంఖ్యలో పశువులను 360శిబిరానికి తరలించారు ప్రథమ చికిత్సలు గర్భకోశ వ్యాధులు చూడి పరీక్షలు ముడత చర్మవ్యాధి నివారణకై జాగ్రత్తలు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి పాడి అభివృద్ధికై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఏహెచ్ఎలు సుకన్య కుమారికీర్తన తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాలలో

మద్యం సేవించరాదు: ఎస్సై

విశాలాంధ్ర - పుత్తూరు : నారాయణ వనం బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు ఎస్సై రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నారాయణవనం మండలంలోని పలు ప్రాంతంలో విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్నారు అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు ఎక్కడపడితే అక్కడ మద్యం సేవించి మద్యం బాటలు తిని వదిలేసిన మాంసపు మొక్కలు చెత్తాచెదారం పడవేయడం వల్ల ఆ ప్రాంతాల యజమానుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. ప్రత్యేకించి పాఠశాలలు, ఆలయాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. నారాయణవనం మేజర్ పంచాయతీ పారిశుభ్రత కార్మికుల ద్వారా పరిశుభ్రత ఏర్పాటు చేస్తున్నారు ఇకపై ఇలాంటి ప్రాంతాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జయరాం నాయక్ పారిశుభ్రత కార్మికులు శానిటేషన్ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ రవి పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత కేన్సర్ శిబిరం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం, మత్తేరిమిట్ట గ్రామంలో మంగళవారం సిమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు.చిన్నపాండూరు పిహెచ్సి పరిధిలోని బత్తలవల్లం సచివాలయం, మత్తేరిమిట్టలోని విలేజ్ హెల్త్ సెంటర్లో చిన్నపాండూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిత పర్యవేక్షణలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు జరిగింది. స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ చైతన్య భాను రోగులను పరీక్షించి వైద్యం చేశారు. బిపి,షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు సింధూజ,లోకేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు పద్మనాభ రాజు, వై.ఇందిర,ఎంల్ హెచ్ పిలు పి.రిబ్కానిఖిల, ఏఎన్ఎంలు ఝాన్సీ రాణి,కవిత,స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

డిఆర్డబ్ల్యులో కల్చరల్ డే

విశాలాంధ్ర - గూడూరు : గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు కూడా చదువుకో వాలని ఉద్దేశంతో ఆల్లారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి ,డాక్టర్ సిఆర్ రెడ్డి డిఆర్డబ్ల్యు మహిళా కళాశాలను ఏర్పాటు చేశారని ఈనాడు రాష్ట్ర స్థాయిలో కళాశాలకు మంచి గుర్తింపు ఉందని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ మెహర్ మణి వెల్లడించారు .గూడూరు పట్టణంలోని డి ఆర్ డబ్ల్యు మహిళా కళాశాలలో 44వ వార్షికోత్సవ సందర్భంగా కల్చరల్ డే ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా అమరావతి గ్రూప్స్ డైరెక్టర్ ప్రత్యూష హాజరయ్యారు ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల కరస్పాండెంట్ మెహర్ మణి మాట్లాడుతూ కళాశాల 44 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శ్యాంసుందర్ రెడ్డి డాక్టర్ సిఆర్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలందరూ కూడా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అనేక ఇబ్బందులు ఎదుర్కొని ఈ కళాశాలను స్థాపించారని గుర్తు చేశారు రాష్ట్రస్థాయి లోనే కళాశాలకు మంచి గుర్తింపు వచ్చిందని అత్యాధునిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రత్యూష మాట్లాడుతూ కళాశాలలో వసతులు చాలా బాగా ఉన్నాయని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి విద్యార్థినిలు డాన్సులు చేస్తూ సందడి చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతరావు ,విద్యాసాగర్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు .

ఆగి ఉన్న లారీని ఢీకొన్న కోళ్ల వ్యాను:క్లీనర్ మృతి

విశాలాంధ్ర - చంద్రగిరి: మండలంలోని పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారి మామండూరు వద్ద ఆగి ఉన్న లారీని కోళ్ల వ్యాన్ ఢీకొని క్లీనర్ కె. వెంకటేష్ (52) మృతి చెందాడు. సోమవారం రాత్రి చంద్రగిరి మండలం మామండూర్ వద్ద హైవే రోడ్ ప్రక్కన ఆగి ఉన్న లారీ టి.ఎన్ 52 6752 ని కోళ్ల లోడ్ తో తిరుపతి వైపు వస్తున్న బొల్లోరా వాహనం ఢీ కొట్టింది. కోళ్ల వ్యానుకు క్లినర్ గా రామచంద్రపురం మండలం కూనేపల్లి గ్రామానికి చెందిన కవిలి వెంకటేష్, తండ్రి గంగయ్య, కోళ్ల వ్యానులో ఇరుక్కుని అక్కడికి అక్కడే మృతి చెందాడు. చంద్రగిరి హై వే మొబైల్ సిబ్బంది వెళ్లి శనిపోయిన వెంకటేష్ ను బయటకు తీసి తిరుపతి నుండి అంబులెన్సు పిలిపించి హాస్పిటలకు పంపటం జరిగింది. కోళ్ల వ్యాన్ డ్రైవర్ షణ్ముగం అతివేగం నడుపుతూ వేగాన్ని అదుపు చేయలేక ఆగి ఉన్న లారీని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం కలిగింది. చంద్రగిరి సిఐ సుబ్బరామిరెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కె. వెంకటేష్ మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తిరుపతి వైద్య కళాశాలకు తరలించారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ ను చంద్రగిరి పోలీసులు క్లియర్ చేసి రాకపోకలను కొనసాగించారు. డ్రైవర్ షణ్ముగం పరార్ లో ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్వి చక్ర వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్‌ను ధరించాలి:ఆర్టీవో

విశాలాంధ్ర - గూడూరు : ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల సమయంలో హెల్మెట్ ప్రాణాలను కాపాడుతుందని గూడూరు ఆర్.టి.వో కిషోర్ తెలిపారు. రహదారి భద్రత మాసో ఉత్సవాల్లో భాగంగా అధికారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గూడూరు పట్టణంలో రహదారి భద్రత మాసో ఉత్సవాల్లో భాగంగా రవాణా శాఖ మరియు పోలీస్ శాఖ అధికారులు స్థానిక పాత బస్టాండ్ నుండి చిల్లకూరు జాతీయ రహదారి వరకు హెల్మెట్లతో వాహనాలు నడుపుతూ అవగాహన ర్యాలీ నిర్వహించారు ఆర్.టి.వో కిషోర్ మాట్లాడుతూ జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల ప్రమాదాల్లో ఎక్కువమంది చనిపోతున్నారని ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇది ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు అలాగే అధిక వేగం సెల్ఫోన్ డ్రైవింగ్ చేయవద్దని జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.అనంతరం డీఎస్పీ గీత మాట్లాడుతూ వాహనాల నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని హెల్మెట్ ధరించి సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని వాహనాలు నడిపే వారందరూ జాగ్రత్తలు పాటించి మన రాష్ట్రాన్ని ప్రమాద రహిత రాష్ట్రంగా చేయడానికి సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఎం వి. ఐ లు సునీల్, జకీర్, ప్రభాకర్ , సీఐలు శేఖర్ బాబు, శ్రీనివాసులు, కిషోర్ బాబు, ఎస్ఐలు,విద్యార్థులు ,వాహనాల డీలర్లు పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కార్వేటి నగరం : కార్వేటి నగరంలోని గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేక నిర్వహించారు.అనంతరం అమ్మవారి నీప్రత్యేక పుష్పాలతో అలంకరించారు అనంతరంభక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పొంగల్ లో పెట్టి మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి. కార్యదర్శి చంద్రశేఖర్ భక్తులు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పుత్తూరు : విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఉన్నత విద్య ఉపాధి ఉద్యోగ అవకాశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ బి చంద్రమౌళి అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో కెరీర్ గైడెన్స్ మరియు కౌన్సిలింగ్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది.. ఏ సదస్సులో తిరుపతికి చెందిన వే ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ పైడి అంకయ్య జూనియర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి రత్నకిషోర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. వీరు సభలో ప్రసంగిస్తూ విద్యార్థులకు గల ఉన్నత విద్యా అవకాశాలను గురించి,వివిధ రకాల ఉద్యోగ అవకాశాల గురించి తెలియజేశారు.. ఈ సందర్భంగా కళాశాలలో మొదటి రెండు స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఒక లక్ష రూపాయల విలువైనటువంటి కోచింగ్ ఉచితంగా అందిస్తామని ఒప్పందం చేసుకొని ప్రిన్సిపాల్తో సంతకాలు చేశారు. విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి విద్యా అవకాశాలపై సమాచారంతో కూడిన ఉచిత పుస్తకాలను అంద జేశారు ఈ కార్యక్రమంలో కళాశాల కెరీర్ గైడెన్స్ కన్వీనర్ ఏ నాగేశ్వరరావు, కార్యక్రమ సమన్వయకర్త టి.నరసింహులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వరయ్య, వీరయ్య, తిరుపతికి చెందిన వే ఫౌండేషన్ అధిపతి డాక్టర్ పైడి అంకయ్య, జూనియర్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి శ్రీ రత్న కిషోర్, కళాశాల అధ్యాప కులు డాక్టర్ సాంసంగ్ రాజు డాక్టర్ పూజారి వెంకటేశన్,డాక్టర్ తిరుమలయ్య, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ ఆర్ బి వాణిశ్రీ, డాక్టర్ కుమార శ్రీదేవి, డాక్టర్ డాక్టర్ బాబురావు, డాక్టర్ కందేరి శ్రీదేవి డాక్టర్ షర్మిల డాక్టర్ గంగయ్య, డాక్టర్ కే శ్రీనివాసులు తదితరులు మరియు వే ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ టి గుణశేఖర్ బాషా సిరివెళ్ల మాధవ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

త్వరలో బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ పర్యటన

విశాలాంధ్ర - తిరుపతి : సిత్వరలో బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ పర్యటన దేశ వ్యాప్తంగా నిర్వహించినట్లు ఎఫ్డిసిఐ చైర్మన్ సునీల్ సేది తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫ్యాషన్ రెండు శక్తివంతమైన కేంద్రాలను ఒక చోటకు తీసుకువచ్చి, బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ తో అనుసంధానం చెందినందుకు ఎఫ్ డిసిఐ ఉల్లాసంగా ఉందన్నారు. అంతర్జాతీయ ఫ్యాషన్, మ్యూజిక్ కలిపి స్వచ్ఛమైన ఆశ్చర్యాన్ని ప్రేరేపించే వినోదాన్ని అందించే గొప్ప ప్రదర్శనలు చేపడతామన్నారు. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్డిసిఐ)తో మరోసారి చేతులు కలిపి ఈ ఫ్యాషన్ టూర్ నిర్వహి స్తున్నమన్నారు. దేశంలో ఫ్యాషన్, బాలీవుడ్, మీడియా, వ్యాపార రంగాలకు చెందిన 70 మందికి పైగా ప్రముఖ వ్యక్తులతో కలిసి తన కళాత్మక ప్రతిభను గుర్తు చేసుకునే అద్భుతమైన సంబరంతో ఇది గురుగ్రామ్ లో ప్రారంభమవుతుంది. ముంబయి, చండీఘర్, గౌహతి, వైజాగ్ వంటి పట్టణ నగరాలకు తమ ఆకర్షణీయమైన ప్రపంచాన్ని తీసుకువెళ్తూ, ఈ పర్యటన ప్రతి గమ్యస్థానాన్ని ఫ్యాషన్ భవిష్యత్తుకు అంతిమ ప్రమాణాన్ని నిర్దేశించే ఒక కొత్త మైలురాయిగా మారుస్తుందన్నారు. అంతర్జాతీయ ఫ్యాషన్ నిరంతరం అభివృద్ధి చెందుతున్న, పోకడను గ్రహించే ప్రభావితపరిచే కొత్త ఎడిషన్ ను మేము సృష్టిస్తున్నాం. దీనిద్వారా దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షిస్తాం అన్నారు. పెర్నాడ్ రికార్డ్ ఇండియ ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ కార్తీక్ మొహింద్రా మాట్లాడుతూ "బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ఎఫ్ డిసిఐతో కలిసి, ప్రతి డిజైనర్, సెలబ్రిటీ లతో కలిసి టూర్ నిర్వహిస్తున్నామన్నారు . ఈ పర్యటన ప్రపంచ ఫ్యాషన్ దిగ్గజాలు అనుభవాల ద్వారా ప్రేరణ పొందిన యువ వినియోగదారులను ఆకర్షింపచేస్తుందన్నారు. ఫ్యాషన్ సంగీతాన్ని కలిపి అందిస్తుందన్న ఈ ప్రదర్శనలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆషిష్ సోనీ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు ఐటిఐ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు లోని గవర్నమెంట్ ఐటిఐ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్, సిడాప్ మరియు డిఆర్డిఏ సంయుక్త ఆధ్వర్యంలో గూడూరు లోని గవర్న మెంట్ ఐటిఐ నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ ఈ జాబ్ మేళా గురించి మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు మంచి అవకాశం, వారు వారి అర్హతకు తగ్గట్టు ఇంటర్వ్యూలో పాల్గొని అవకాశం అందుపుచ్చుకొని రాణించాలని అలాగే ప్రతిఒకరు ఉద్యోగంలో చేరి ఆర్థికంగా రాణించాలన్నారు.ఈ జాబ్ మేళాకు వివిధ రంగాలకు చెందిన 3 బహుళ జాతీయ కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు హాజరవ్వడం జరిగినది.ఇందులో భాగంగా జరిగిన జాబ్ మేళాకు 57 మంది యువతీ యువకుల వివిధ కంపెనీలలో ఇంటర్వ్యూలకు హాజరవుగా 23 మంది యువతీ యువకులు వివిధ కంపెనీలలో ఉద్యోగ అర్హత పొందడం జరిగినది.ఈ కార్యక్రమంలో శ్రావణ్ ఓ ఎస్ గవర్నమెంట్ ఐటిఐ గూడూరు, వెంకటేశ్వర్లు టిఓ గవర్నమెంట్ ఐటిఐ గూడూరు, చెన్నయ్య స్కిల్ హబ్ కోఆర్డినేటర్, దేటటసయ్య సీడాప్ ,సునీల్ స్కిల్ హబ్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోండి: ఏఈ

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు గౌడు మరియు ఉప కులాల వారికి మద్యం షాపుల కేటాయించేందుకు చర్యలు తీసుకుందని ఆసక్తి గల గౌడు, ఉపకులాల వారు ఫిబ్రవరి 5వ తేదీలోగా అప్లికేషన్లు ఆన్లైన్ లేదా ఎక్సైజ్ కార్యాలయంలో అందజే యాలని గూడూరు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఊహాశ్రీ తెలిపారు గూడూరు పట్టణంలోనే ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఊహ శ్రీ మాట్లాడుతూ గూడూరు డివిజన్లో మొత్తం 12 మద్యం దుకాణాలు కల్లుగీత కార్మికులు గౌడు మరియు ఉపకులాల వారికి కేటాయించడం జరిగిందని తెలిపారు అప్లికేషన్లు ఫిబ్రవరి 5వ తేదీ వరకు వేయవచ్చని ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని లేదా ఎక్సైజ్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని వెల్లడించారు వివరాల కొరకు ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు ఈ సమావేశంలో ఎక్సైజ్ అధికారులు కరీమా బేగం అరుణకుమారి, సురేంద్ర పాల్గొన్నారు.

రథసప్తమి ఏర్పాట్లపై అదనపు ఈవో సమీక్ష

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :ఫిబ్రవరి 4న తిరుమలలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. టిటిడి జేఈఓ వి.వీరబ్రహ్మం, సివిఎస్వో ఇంఛార్జి మణికంఠ చందోలుతో కలిసి భద్రత, జన రద్దీ నిర్వహణ, తదితర అంశాలపై సమీక్షించారు. టిటిడి వివిధ విభాగ అధికారులు, విజిలెన్స్- సెక్యూరిటీ మరియు పోలీసులతో సమన్వయం చేసుకుని ముందస్తుగా జన రద్దీని అంచనాలు వేసుకుని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని అదనపు ఈవో సూచించారు. ట్రాఫిక్, పార్కింగ్ , అత్యవసర టీమ్స్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. సమగ్ర బందోబస్త్ పై ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని, ఘాట్ రోడ్డు వాహనాల కదలికను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అత్యవసర పరిస్థితుల్లో తరలించేందుకు వీలుగా కార్యాచరణ రూపొందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేలా సమన్వయం చేసుకోవాలని ఆయన ఆదేశించారు. అన్నప్రసాదం, పారిశుద్ధ్యం , శ్రీవారి సేవకులు, వైద్య బృందాలు, ఎల్ ఈ డీ స్క్రీన్లు మరియు ఇతర ఏర్పాట్లపై సమీక్షించారు. అంతకు మునుపు ఆయన శ్రీవారి మెట్టు టోకెన్లు పై కూడా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు లు వర్చుభల్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఈ సత్యనారాయణ, తిరుమల అదనపు ఎస్పి రామకృష్ణ, జీఎంబిటీ శేషారెడ్డి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం మరియు ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు.

చెంగాళమ్మ సేవలో ఇస్రో ఛైర్మన్ నారాయణన్

విశాలాంధ్ర - సూళ్ళూరుపేట : సూళ్ళూరుపేట లో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయాన్ని నూతన ఇస్రో ఛైర్మన్ నారాయణన్ మంగళవారం దర్శించి పూజలు చేశారు. ముందుగా ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు, అనంతరం ఆలయం లోపల ఉన్న పరివార దేవతలను దర్శించుకుని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ దంపతులు శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి పూజలు చేశారు రేపు జరిగే GSLV -F15 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని అమ్మణ్ణి ఎదుట కోరుకున్నారు,అనంతరం ఇస్రో ఛైర్మన్ దంపతులకు అర్చకులు ఆలయ మర్యాదలు అందజేశారు. ఈ సందర్భముగా ఇస్రో ఛైర్మన్ మీడియా తో మాట్లాడుతూ ఇప్పటిదాకా ఇస్రో ఎన్నో చారిత్రాత్మక విజయాలను సాధించి ఇప్పుడు 100 వ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైందని అన్నారు,రేపు ప్రయోగించే చీఎూ -02 ఉపగ్రహం భారతీయుల ప్రయోజనాల కోసం చేస్తున్న ప్రయోగమని దీని ద్వారా భారత్ లో నావిగేషన్ స్యాస్టమ్ అందుబాటులుకి వస్తుందని ,ఇప్పటికే ఇలాంటి ఉపగ్రహాలు నాలుగు కక్షలో ఉన్నాయని ఇది ఐదవ ఉపగ్రహమని మరో రెండేళ్లలో మరో నాలుగు ఉపగ్రహాలను ప్రయోగించి నేవిగేషన్ సిస్టం ను అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని ఆయన తెలియజేసారు,ఆయన తో పాటు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, గ్రూప్ డైరెక్టర్ గోపికృష్ణ ఉన్నారు.

చిత్తూరు- గుడియాత్తం రోడ్డు పనులను

మార్చి 15 తేదీ లోపు పూర్తి చేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన చిత్తూరు- గుడియాత్తం రోడ్డు పనులను మార్చి 15వ తేదీ లోపు నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు .మంగళవారం జిల్లా కలెక్టర్ పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తో కలిసి చిత్తూరు- గుడియాత్తం రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. చిత్తూరు గుడి యాత్తం రోడ్డు పనులను ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టడం జరిగిందని మార్చి 15వ తేదీ లోపు నాణ్యతతో పూర్తిచేసి వాహనదారులకు ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని ఆదేశించారు. 3.88 కిలోమీటర్ల రోడ్డు రూ. 639.50 లక్షలతో చేపట్టిన పనులలో 3.52 కిలోమీటర్లు బీటీ రోడ్డు,.36 కిలోమీటర్లు సిసి రోడ్డు కలదని పనులను త్వరతగతంగా పూర్తి చేయడం ద్వారా వాహనదారులకు ఇబ్బందులు తొలుగుతాయని ఆ దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. భూమి రెడ్డి పల్లి గ్రామస్తుల కోరిక మేరకు బీటి రోడ్డు పునరుద్దరణ జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా యాది మరి మండలం భూమిరెడ్డిపల్లి వద్ద గ్రామస్తులు బీటీ రోడ్డు బాగా డ్యామేజ్ అయిందని దీన్ని పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ రోడ్డు మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పి ఆర్ ఎస్ఈ ఆదేశించారు. బీటీ రోడ్డు పనులను చేప ట్టడం జరుగుతుందని గ్రామస్తులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ వెంట పి ఆర్ ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాసులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

చిత్తూరు జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలలో ఏఐటియుసి నేతల డిమాండ్

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆటో కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ నేతలు నాగరాజు కోదండయ్య లు డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు చిత్తూరులో ,ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు విజయ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం జరిగింది .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిత్యం మారుమూల గ్రామాలకు ప్రజలను చేరవేస్తూ అనుకున్న సమయంలో అందరిని క్షేమంగా ఇంటికి సురక్షితంగా చేర్చడంలో ఆటో కార్మికులు పాత్ర కీలకంగా ఉంది. అయినా ఆటో కార్మికుల జీవితాలు వారి కుటుంబంలో ఎలాంటి మార్పులు లేకుండా చాలీచాలని కూలి డబ్బులతో ఆటోలు నడిపి తే ,వచ్చే డబ్బుతో కుటుంబ పోషణ భారంగా ఉన్నది. ఈరోజు కేంద్రంలో అధికారం వచ్చిన బీజేపీ ప్రభుత్వం డీజల్,పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచడం జరిగింది. దేశం వ్యాప్తంగా జీఎస్టీ ని అన్ని వస్తువులు పైన విధిస్తున్న కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ మాత్రం జీఎస్టీ పరిధిలోకి తీసుకొని రావడం లేదు. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్ డీజిల్ తీసుకుని రావలెను అని డిమాండ్ చేశారు. నిత్యం రవాణా రంగంలో పనిచేస్తున్న ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ,ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించలేదన్నారు. కావున ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ మహాసభలో తీర్మానించడం జరిగింది. చిత్తూరులో ఓల్వా, రాపిడ్ ప్రైవేట్ కంపెనీలో యాప్ ను ఓపెన్ చేసుకొని తక్కువ రేటుకు తోలుతూ ,ఆటో కార్మికులకు నష్టం జరుగుతున్నది ,కావున అధికారులు స్పందించి వోల్వా, రాపిడ్ సంస్థలపై చర్యలు తీసుకొని ఆటో కార్మికులను కాపాడాలని కోరుతున్నాము. ఈ మహాసభలో ఆటో కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ,ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు విజయకుమార్ ,చిత్తూరు ఏ ఐ టి యు సి నాయకులు గోపీనాథ్, కార్యదర్శి దాసరి చంద్ర ,వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ప్రభావతి, డిహెచ్‌పిఎస్ దాము, నాయకులు మని, సత్యమూర్తి ,వేలన్ ,ఆటో నాయకులు, మోహన్ ,వసంతరాయులు, శేఖరు, రఘు ,రమేష్ ,ఆటో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శివయ్యసేవలో ద్వారకా బదరీకాశ్రమం పీఠాధిపతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని బెంగళూరు శ్రీ జగద్గురు శంకరాచార్య సంస్థానం ద్వారకా బదరీకాశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యా నారాయణ తీర్థ స్వామి మంగళవారం దర్శించుకున్నారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ శ్రీకాళహస్తీశ్వర వారి వారి దర్శనార్థం విచ్చేసిన పీఠాధిపతికి దేవస్థానం అధికారులు, దేవస్థానం వేద పండితులు నారాయణస్వామి,వశిష్ట స్వామి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం యాదవ్, దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఇస్రో ఛైర్మన్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : బుధవారం ఉదయం జరగబోయే రాకెట్ లాంచింగ్ ప్రయోగం విజయవంతం కావాలని దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణ న్ ప్రార్థిం చారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని ఇస్రో ఛైర్మన్ మంగళవారం దర్శించు కున్నారు. శ్రీకాళ హస్తీశ్వర స్వామి దర్శనార్థం విచ్చేసిన ఇస్రో ఛైర్మన్‌కు ఆలయం వద్ద దేవస్థానం ఏఈఓ లోకేష్ రెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తి స్వామి వారి దర్శనం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బుధవారం ఉదయం జరగబోయే రాకెట్ లాంచింగ్ ప్రయోగం విజయవంతం కావాలని శ్రీస్వామి అమ్మవార్లను ప్రార్థించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు హరి యాదవ్,సుబ్రహ్మణ్యం యాదవ్, ఏ.పీ. ఆర్.ఓ రవి, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.